ఏటేటా వచ్చే దీపావ నాడు ఎప్పట్లాగే పది గంటల పొద్దయింది. ఎప్పుడో రాత్రి వినిపించాల్సిన టపాస్ ప్రేలుడు శబ్దం అ డే వినిపించడంతో ఆ వీధిలోకి కొత్తగా వచ్చినవాళ్ళు కొంచెం ఆశ్చర్యపోయా రుగాని పాతవాళ్ళు మాత్ర అంతగా పట్టించుకోలేదు.

అయినా సకలేశ్వరం మేస్త్రి సంగతి తెలియందెవరికి? తొలిగా వినవచ్చే 'ధడేల్' చప్పుడు తలుపు వే డం వల్లనయితే, అనంతరం వెలువడే అను బంధ శబ్దాలన్నీ కిటికీలు గ గా మూసేయడం వల్ల తర్వాత అనుసరించే చిత్రాతికా సవ్వళ్ళన్నీ ఆయ గారు ముందుగదిలో బైఠాయించి చేసే కార్య క్రమం వల్ల.

# సకలం భగ...భగ...

తెలియనివాళ్ళు- ఈ వివరాలన్నీ తె న వాళ్ళ ద్వారా తెలుసుకొని ఎవరి దారిన వాళ్ళు ళ్ళిపోయే వేళ..ఇవేమీ తెలియని సకలేశ్వరం మేస్త్రి ఇంట్లో పనికి ఉపక్రమించాడు.

ఇంతలో... తలుపు కొడుతున్న శబ్దం నిపించి-

''ఎవరూ! ఎవరది?'' కొంచెం విసు అడిగారు మేస్త్రారు.

''వచ్చిన వాడు ఫల్గుణుడు..'' పద్య రణిలో

## కామెడీ కథ




రాగయుక్త సమాధానం వచ్చింది అవతల్నుండి.

'ఎవరంటే, బదులు చెప్పకుండా పద్య పాడుతా డేమిటి! దసరా వెళ్ళిపోయినా వేషాల వె మాత్రం వారికింకా లేదు. వెధవసాద..వేళాపాళ లేదు...

చెప్తా' అనుకొంటూ మఠం వేసుకోడంలో మడత పడిన కాళ్ళను, ఇరుక్కుపోయిన లుంగీ కొసల్ని సరి చేసుకుని లేచి వచ్చాడు.

ఎవడ్రా నువ్వంటూ విసురుగా తలుపులీసిన

ఆయనకి వీధి అరుగుమీద విలాసంగా నిలబడిన ఏకైక బావమరిది కనబడ్డంతో అదోరక మైన ఆనందం కలిగింది.

''ఓయ్..ఓయ్..నువ్వటోయ్ కిరీటి!...అన తల సూరేకారం కలిపే హడావిడిలో వున్నాను. ముందా గుడ్డముక్కలిప్పేసి, దండెం మీద లుంగీ వుంది తీసుకో..గబగబా కట్టేసుకుందాం'' తొందర పెట్టాడు సకలేశ్వరావు.

''కట్టేసుకుందామంటున్నావు..బావా! ఒక లుంగీ..ఇద్దరం..ఛ! బావుండదేమో!''

''నీ మొహం, కట్టేస్కోడమంటే లుంగీ కాదు మతాబాలు, సిసింద్రీలు, చిచ్చుబుడ్లూనూ. నువ్వొ చ్చేటప్పటికి ఆ పన్లోనే వున్నా.

త్వరగా కానీ..నీ వొంతు రెండొందలు''

''అదా సంగతి. సరే ఇల్లంతా చీకటిగా వుందేం! అక్కా, బంటీ ఎవరూ కనబడ్డం లేదేం...?''

''లేకేం, మీ అక్క లోపలుంది. నీ మేనల్లుడు పక్కింట్లో అఘోరిస్తున్నాడులా వుంది''

''భలే వాడివే బావా! అక్క యింట్లోనే వుందా! తను ఎటో వెళ్ళిందనుకున్నాను. నేనొచ్చానని తెలిస్తే ఈపాటికే కాఫీ కప్పుతో కనికరించేది'' అంటూ పక్క గది దగ్గరగా వెళ్లిన కిరీటి ''అక్కా! అక్కా!'' అని పిలుస్తూ ఆగాడు.

ఒకసారి సకలేశ్వర్రావు వైపు చూసి- ''బావా యీ గదిలో మసక మసగ్గా ఏదో మహిళాకారం కనిపిస్తోంది. ఏం బావా ఏమిటి కథ?'' అనుమానంగా అడిగాడు.

## ముంబయ్‌కి సిమ్రాన్ మకాం

**ఇంతకాలం తెలుగు, తమిళ చిత్రాల్లో బిజీగా వుంటూ వచ్చిన ముంబయ్ భామ సిమ్రాన్‌కి ఇప్పుడు ఇక్కడ అంతగా ఆదరణ లేదనిపిస్తుండడంతో- తన ఒరిజినల్ రంగం అయిన బాలీవుడ్‌కి వెళ్లే ఆలోచనలో వుందంటున్నారు ఆమె సన్నిహితులు. అప్పుడే హిందీ చిత్రాల్లో అవకాశాల కోసం తగిన ప్రయత్నాలు కూడా మొదలెట్టిందిట. ఒకటి రెండు చిత్రాల్లో ఆఫర్లు కూడా వచ్చాయని సిమ్రాన్ మకాం మార్చడమే తరువాయని అంటున్నారు.**

''ఛ నోర్ముయ్ అలాంటిదేం లేదు. అది..మీ అక్కే'' చెప్పాడు సకలేశ్వర్రావు.

''అయితే ఆ గుడ్డి వెలుతుర్లో ఏం చేస్తోంది! ఆ కిటికీ తలుపులైనా తియ్ బావా!''

''ఒద్దొద్దు'' అంటూ తలుపుకి అడ్డంగా నిలబడిపోయాడు సకలేశ్వర్రావు.

''పోనీ లైటయినా వెయ్''

''అయ్యయ్యో అసలొద్దు''

''సరే, అయితే అగ్గిపుల్ల వెలిగించనా!'' అసహనంగా అడిగాడు కిరీటి.

''అంతకన్నా కొంపకు అగ్గెట్టైమే కూడదూ! ముందూ వెనకా చూడకుండా ముదనష్టప్పనులకు రెడీ అయిపోవడమే. ఉండలా! ఈ కిటికీ రెక్కలు తెరుస్తాను'' అంటూ కిటికీ తెరిచాడు సకలేశ్వర్రావు.

''నువ్వేం చెప్పక్కర్లేదు. అక్కనే అడుగుతాను. ఏం అక్కా! ఏమిటిదంతా. నేనింతలా గొంతు చించుకొంటుంటే మాట్లాడవేం! పైగా మూకీ సినిమాలో మంత్రగత్తెలా ఆ సైగలేమిటే. చంటి వెధవలు చూస్తే జడుసుకోగలరు. నన్ను లోపలికి రమ్మంటావా!''

''ఒద్దూ..ఒద్దూ ఒద్దు. లోపలికెవరూ వెళ్ళొద్దు. తనే బయటకు వస్తుంది'' అంటూ ఆ గదికి చేరువగా వెళ్ళి ''సుక్కూ! సుక్కూ! నెమ్మదిగా యివతలకు వచ్చెయ్. జాగ్రత్త అన్నీ తొక్కేస్తావో ఏమిటో..మెల్లిగా, అది.. అది..అలా అలా..ఇటు..ఇటు..'' అని గుసగుసగా చెప్పాడు సకలేశ్వర్రావు. అతని మాటలు పూర్తయిన ఐదు నిమిషాలకి ''హుష్-అమ్మయ్య'' అన్న నిట్టూర్పుతో పాటు నిలువునా చెమటోడుతున్న ఓ స్త్రీమూర్తి కూడా ఆ గదిలోంచి బయటకొచ్చింది. ఆమే సకలేశ్వర్రావు భార్యారత్నం సుకుమారి.

అక్కను చూడగానే ''అయితే అక్కా! నీకు మాటాగ్రా పడిపోలేదన్న మాట'' అని నసిగాడు కిరీటి.

''దానికేం పేరుకే సుకుమారి. పేట్రేగితే మహమ్మారి'' సిసింద్రీలా జుయ్‌మన్నాడు సకలేశ్వర్రావు.

''నిజంగా అంతటి మహమ్మారినే అయ్యుంటే మీరీపాటికి ఎక్కడుండేవారో. సుకుమారిని కాబట్టే 'చాదస్తపు మొగుడు చెబితే వినడు-గిల్లితే ఏడుస్తాడు' అని తెలిసి ఎలాగో సంసారాన్ని నెట్టుకొస్తున్నాను'' నిరసన నిష్ఠూరం కలగలిపి నీరసంగా బదులిచ్చింది సుకుమారి.

''అబ్బబ్బ..అసలింతకీ సంగతేమిటే అక్కాయ్?'' అడిగాడు కిరీటి.

''విను మరి. దీపావళి ముందు రోజుల్లో చవగ్గా దొరికేస్తాయంటూ నిన్ననే బజారుకెళ్ళి ఓ కవరు నిండా మందుగుండు సామాను కొనుక్కొచ్చారు మీ బావగారు...అదిరా తమ్ముడూ..అంత ఎక్కువ రేటు పెట్టి వాటిని కొనడంకన్నా, తానే తయారుచేస్తే తక్కువ ఖర్చుతో అయిపోతుందని సామానుతోపాటు సురేకారం, గంధకం, అన్నీ కొనుక్కొచ్చి అదిగో అలా కుప్పగాపోసారు''

''మరి వాకిట్లో మంచం మీద ఆరబోసిన మందుగుండెవరి''దంటూ మరో డౌటును ఔటులా పేల్చాడు కిరీటి.

''మనదే.. 'మందబెట్టేముందు ఎండబెట్టు మందు' అన్న బాణసంచా విలాస గ్రంథకర్త ఫటాఫట్ భట్టారకుడి మాటను పాటించాలని అలా ఎండలో ఆరబోయించా''నని తన తెలుగు మేస్టారి తత్త్వాన్నంతా కలబోసి మరీ దర్జాగా చెప్పాడు సకలేశ్వర్రావు.


''ఫట్టూ లేదు..భట్టూ లేదు. ఈయనగారి గీకుడు బేరానికి ఎవరో అంటగట్టిన నాన్పుడు సరుకది'' సుకుమారి విసురు విసిరింది.

''అయితే బేరమాడడంలో బావ గొప్ప 'గీకువీరుడ'న్నమాట. సరే వాకిట్లో సరుకు సంగతి అలా వుణ్ణీనా, ఈ చీకట్లో చిదంబర రహస్యం ఏమిటి?''

''రహస్యం కాదు..భద్రతా చర్యలోయ్ బామ్మర్దీ. జాగ్రత్తతో భయం నాస్తి. దీపావళి రోజు కదా! అసలు పండగంతా రాత్రే అయినా, పట్టపగలే పెటా స్కాయలు పేల్చే ఘటాలు, జువ్వలు విసిరే జులాయిలు మా యింటి చుట్టు పక్కల చాలామందున్నారు. ఏ పింజారీ పీనుగైనా, పిచికో, సిసింద్రీయో విసిరేడనుకో..అది కాస్తా యింట్లో జొరబడిపోతే'' అర్థోక్తిలో ఆగిన బావగారి వాక్యాన్ని భావగర్భితంగా అందుకొని,

''అమ్మో ఇంకేమైనా వుందా! పగలే వెన్నెల..'' అని శ్లేషించాడు కిరీటి.

''కదా మరి..అందుకే తలుపులన్నీ బిడాయించేసాను. ఒక్కటంటే ఒకే ఒక్క కిటికీ రెక్కమాత్రం తెరచి వుంచానంతే..అదీ



**రాంభట్ల నృసింహ శర్మ**

ఏదో అలా మందుగుండు మతాబా... ట్టాలు, మట్టి బుడ్డ కొందాలి'' తన విశ్లేషణ పు... చేసాడు సకలేశ్వర్రావు.

''పోనీ లైటు వేసుకోవచ్చుగా''

''వెలిగిస్తే వచ్చే స్పార్కుకి మ...గుండంతా మంట కలిసిపోతుందంట'' అని ...న మొగుడి తిక్క మ అక్కమగా వెళ్ళగక్కింది సు...మారి.

''కాదు మరీ!'' వంత పాడాడు స...శ్వర్రావు.

''ముందు జాగ్రత్త మహాబాగా...వుంది కానీ అక్కా..ఇందాకటి నీ మూగనోము... కారణం!'' కిరీటి ప్రశ్నతో అదోలా అయిపోయి...ది ఆ అక్కగారి మొహం. ఆ మొహంలోంచి 'హ... అనే అరసున్నాతో కూడిన ఓ నిట్టూర్పు. దాం...పాటు అదో మెరుపుల వచ్చే రోటీరుబ్బుడు టైపు ...పాట వెంట వెంటనే వెలుగుచూసాయి. పరిస్థితి గ...ర్ హై అని అర్థంగాగానే ఆలశ్యం ...భరించలేని కిరీటి-''అక్కాయ్! ఒద్దు..ఎండిన ...క, చింపిరి జుత్తు, శూన్యంలోకి చూడ్డం వగైరా... లేకుండా తిన్నగా ఇంట్లోకి..పాయింట్లోకి వ...య్'' అని ప్రణమ దయనీయంగా అభ్యర్థించాడు.

''అదేరా..నేను మాట్లాడుతూ వు...నే తుంపర్లు తుళ్ళుతాయట''

''ఊ తుళ్ళితే...'' కిరీటి మాట ...సగంలోనే అడ్డుకున్న సకలేశ్వర్రావు ''పటాస్ అం...గా మతాషయిపోతుంది. ఆ తుంపర్ల చెమ్మకు ఈ ...మందుగుండంతా ముద్దయిపోయి కిరసనాయిలు ...తడిపినా తగలడి ఛావదు..ఆ!'' అని అగ్గిరాముడై...యాడు.

''బావా! నీది జాగ్రత్తకాదు చాదస్తం...

## త్వరలోనే సొనాలీ పెళ్ళి!

**కొంత కాలంగా గోల్డీ బెహెల్‌తో చెట్టాపట్టాలేసుకు తిరుగుతున్న సొనాలీ బెంద్రే పెళ్ళి అతి త్వరలోనే జరగవచ్చని అంటున్నారు. ఇటీవల ముంబాయిలో జరిగిన అమితాబ్ షష్టిపూర్తి వేడుకల్లో ఈ విషయం అందరి దృష్టికీ వచ్చిందట కూడా. ఎందుకంటే గోల్డీకి- అభిషేక్ బచ్చన్‌కి మంచి దోస్తీ వుండడంతో ఆ పార్టీలో సొనాలీ-గోల్డీల పెళ్ళి సంగతి బహిరంగంగానే మున్చటించుకున్నారట. మొత్తానికి సొనాలీ పెళ్ళికూతురవుతోందన్నమాట.**

''చాల్లెమ్మా. చాకిరీ చేస్తే తెలుస్తుం... కూర్చో అలా, గొట్టాలిస్తాను దట్టేద్దువుగాని. ...సుక్కా! నీక్కాసేపు ఆటవిడుపు'' అన్న మొగు... మాట విన్నాక వాతావరణం కాస్త తేలికయి...నపించింది.


''కాఫీ తీసుకురానా!'' అడిగింది ...సుకుమారి.

''కాఫీయా ఎందుకూ..గుండ దండ...గా మాగితే భోజనాలకు లేవచ్చు. ను... ళ్ళి అలా ఆ పంచలో కూర్చో. మంచమ్మి... మందుగుండూ గట్రా వుంది. మన బంటీగాణ్ణి ...పంపితే ఆ పక్కింటి కుర్రాడు వాడెవడూ బబ్లూవో, బబుల్ గమ్మో..దిక్కుమాలిన పేరు..వాడితో ఆడుకోడానికి పోయాడు. ఈ దట్టింపు అయిపోయాక నీ వడ్డింపు. వెళ్ళు..వెళ్ళి ముందు పని చూడు'' హుకుం జారీచేసాడు సకలేశ్వర్రావు.

కాఫీ విషయంలో బావగారి కోపనం రుచి చూసిన కిరీటికి సమాజంలో సకలేశ్వర్రావుకి సరైన ప్లేస్‌మెంట్ ఏమిటో తటాల్న తట్టింది.

''బావా! సజీవంగా మ్యూజియమ్‌లో వుండాల్సిన మనిషివయ్యా'' అన్నాడు.

''నేను కాదు వుండాల్సింది. నువ్వూ..ముమ్మూర్తులా నిన్నేపోలిన నీ మేనల్లుడు బంటీ-మీతోపాటు నీ అక్కనూ పెట్టాలి మ్యూజియమ్‌లో'' అని విసురుగా తగుల్కొన్న సకలేశ్వర్రావు ధాటి దట్టింపులో కూడా కనబడ్డంతో తట్టుకోలేని మతాబు గొట్టం నిలువునా చీలింది. అసలే అసహనం. దానికితోడు విసుగు చికాకు తోడై ఆ మీదట గొట్టం చీలిన కోపం కూడా జత కలిసిందేమో మాంఛి కాకమీదున్నాడు మేస్టారు సకలేశ్వర్రావు. సరిగ్గా అప్పుడొచ్చాడు బంటీ-'మావయ్యా!' అంటూ.



''హలో బంటీ..దా..దా..నీ గురించే అనుకుంటున్నాం'' మేనల్లుణ్ణి దగ్గరకు తీసుకున్నాడు కిరీటి.

''నా కోసం ఏం తెచ్చావు మావయ్యా''

''నీకోసం అమ్మమ్మ పంపించిన సున్నుండలూ, జంతికలూ అమ్మ చేతికిచ్చాను. వెళ్ళి అడుగు'' అని కిరీటి చెప్పడమేమిటి తుర్రుమని వంటింట్లోకి పరుగెత్తబోయిన బంటిని రెక్కపట్టుకొని ఆపాడు వాళ్ళ నాన్న.

''అంతే! ఎవరైనా యింటికి రావడం భయం. ఏం తెచ్చావేం తెచ్చావంటూ ఎగబడిపోవడమేనట్రా కక్కుర్తిచూపుల సత్రకాయ్ వెధవా'' అని గుడ్లురిమిన సకలేశ్వర్రావుని భయం భయంగా చూస్తూ- ''ఎవరో ఏమిటి మా..మా..మావయ్యే కదా!'' అన్నాడు బంటీ.

''అవును బావా, నేనేకదా అని చనువుకొద్దీ అడిగా''డని వెనకేసుకొచ్చాడు కిరీటి.

''వాడు అడిగాడు. నువ్వు చెప్పావు. అంతటితో అయిపోతుందా. అసలే వాడికి తిండియావ జాస్తి. వాయిదాల్లెక్కన అటొచ్చీ యిటొచ్చీ ఆరగించేస్తాడు. ఆ పైన అరగక వాడూ వాడి కోసం డాక్టర్ దగ్గరకు తిరగలేక నేనూ ఛావాలి. నీకేం దులుపుకుపోతావ్'' ధుమధుమలాడాడు సకలేశ్వర్రావు.

''ఊరుకో బావా! చిన్నపిల్లాడి మీదనా నీ చిర్రుబుర్రులు. బంటీ! అమ్మనడిగి ఓ రెండు సున్నుండలూ, కాసిన్ని జంతికలూ తీసుకో'' కిరీటి సపోర్టు రావడంతో 'అలాగే' నంటూ పరుగెత్తబోయిన బంటీ తండ్రి కళ్ళు తాటికాయలంత కావడం చూసి మళ్ళీ ఆగిపోయాడు.

''భోజనాలయ్యేదాకా ఏం తినడానికీ వీల్లే'' దన్నాడు సకలేశ్వర్రావు.

''తిననీ బావా రెండేగా!''

''ఆహా! ఉండలు రెండే. ఆ మీదట చేతులు కడుక్కోవాలి. మంచినీళ్ళు తాగాలి. అది మొదలు దాహం వేసినప్పుడల్లా తాగుతూనే వుండాలి. మళ్ళీ మళ్ళీ యిటే వస్తూపోతూ వుండాలి. ఆ తడిగాలికి ఈ మందుగుండంతా చెమ్మగిల్లి ముద్దయిపోతే దాంతో నాకు నలుగుపెట్టి తలంటెయ్యాలి. అప్పటిగ్గానీ మీ యిద్దరి కళ్ళూ చల్లబడి కడుపునిండదు. మళ్ళీ ఉండలన్న మాటెత్తావంటే వాటిని గుండకొట్టి మతాబామందులో కలిపేస్తాను!'' అంటూ మాటలతో కొడుకుని, చూపులతో బావమరిదిని చురచురలాడించేసాడు.

చీంపటాసులన్నీ పేలినా చీమకుట్టినట్టయినా లేని బంటీ-''పోనీ మ..తా..బా..ల..లో'' అని నసిగాడు.

''ఆ..మతాబాలలో!'' కళ్ళు చిట్లించాడు సకలేశ్వర్రావు.

''ఒ..ఒ..ఒక్కటియ్..దూరంగా పోయి కాలగొడతా!'' బదులిచ్చాడు బంటీ.

''ఏమిటా పదప్రయోగం? కాలగొడతావా!

కాళ్ళు విరగ్గొడతా..చిచ్చుబుడ్డి ఓ పక్క దట్టిస్తూంటే మరో పక్క ముట్టించేస్తానంటావ్రా..పిదప బుద్ధులూ నువ్వూనూ. సంధ్యాదీపం పెట్టేవరకూ సామాను వంక కన్నెత్తి చూసావో కళ్ళు రాలగొడతాను. ఫో..బయటకు'' భగభగలాడాడు సకలేశ్వ్రరావు. బెంబేలెత్తిన బంటి 'బేర్'మండంతో కిరీటి మోకాళ్ళల్లో ఓదారుస్తూ ''ఏడవకమా...మళ్ళీ నీ కన్నీళ్ళతో మందంతా తడిసిపోతుందేమోనని బెంగెట్టేసుకుంటాడు మీ నాన్న'' అని బావగారివైపు ఓ వెక్కిరింపు చూపు విసిరాడు.

''వేళాకోళాలాపి మేగం దట్టించు. భోజనం వేళ వుతోంది'' అంటూ మరో మతాబా గొట్టాన్నందుకున్నాడు సకలేశ్వ్రరావ్.

ఈ సందట్లో సడేమియా చెప్పట్లుగా మేనమామ, మేనల్లుడూ కళ్ళతోనే ఏదో మాట్లాడేసుకోవడం సకలేశ్వ్రరావుకి తెలిసి రాలేదు.

★ ★ ★

''అబ్బా! చాలండీ, నా చేతులు పొడిగానే వున్నాయ్. మధ్యాహ్నం భోజనాల తర్వాత మళ్ళీ తడి తగలందే. ఇలా ఎంతసేపని కాచుకోవాలి? గ్యాస్ వేస్తు'' అంటూ స్టవ్ దగ్గర్నుండి లేచిపోయిన సుకుమారి జబ్బ పట్టుకొని కుదేసాడు సకలేశ్వ్రరావు.

''అక్కర్లేదని నువ్వనుకుంటే సరిపోతుందేమిటి? నీదసలే చెమట శరీరం. ఆపై ఉప్పుగాలి కూడానూ. నిప్పు పట్టుకున్నా నీ చేతిలో నీరైపోతుంది. మరి కాస్సేపు చేతులు వెచ్చబారనీ..అర్థీ..అర్థీ..అలా..'' అంటూ భార్య చేతుల్ని స్టవ్ సెగమీద అటూ యిటు తిప్పి కిరీటీ! నువ్వూ రావోయ్!'' అని పిలిచాడు.

''అబ్బబ్బే..నేనిప్పుడే కాచుకున్నాను బావా''

''ఎప్పుడూ?''

''వెనకింటి వెంకూగాడు తాటాకు పేలిస్తే..ఆ రవ్వలు యిటువస్తాయేమోనని దెబ్బలాడ్డానికి వెళ్ళావు చూడు..అప్పుడు..అప్పటి మాట''.

''అవునవును. నేను కూడా అప్పుడే కాచేసుకున్నాను. కదూ మావయ్యా!'' పలికాడు బంటి.

''ఏదోలా అఘోరించండి. లేకపోతే వుంటే తగలడవని ఈ తాపత్రయం. చెమ్మ చేతులతో ముట్టిస్తే ఆ తర్వాత అవెందుకు వెలగలేదోనని ఏ చిచ్చుబుడ్డి దగ్గరో, కళ్ళు చికిలించుకుని కాకరపువ్వొత్తుపుల్లలతో కెలకడం, అదొక్కసారిగా వెలగడం..ఆ మీదట..'' అని సకలేశ్వ్రరావు యింకా ఏదో అనబోతుండగా, ''బయట అంబులెన్సు..యింట్లో కండోలెన్సూ'' అంటూ మధ్యలో అందుకున్న బావమరిదిని బాంబు పేలినట్టు చిటపటలాడుతూ చూసాడు.

మాట మార్చకపోతే తూటా పేలగల ప్రమాదం వుందని, ఊహించిన కిరీటి తల తమాషాగా పక్కకు తిప్పి ''బాబోయ్!'' అంటూ కంగారుగా అరిచాడు. ఏమిటన్నట్టుగా ఆందోళన పడ్డాడా బావగారు.

''చూడు బావా! ఆ పక్కింటి గోడవైపు నుండి ఏదో 'జుయ్' అన్న శబ్దం వచ్చినట్టుంది. జువ్వగాని కాదు కదా!''.

''జువ్వే..అయ్‌బాబో! యింకా ఆరు కాకుండానే మొదలెట్టేసారన్నమాట. సుక్కూ! సుక్కూ! వెళ్ళి వీధి తలుపులు వేసెయ్. నేను ఆ పడ్డగది కిటికీ మూసేసి వస్తాను..ఓయ్ కిరీటీ!''

''బావా!'' సకలేశ్వ్రరావు హడావుడిని మరింత రక్తి కట్టిస్తూ రెస్పాండయ్యాడు కిరీటి.

''నువ్వు యీ వంటింటి జాఫ్రీ తలుపులు గాట్టిగా బిడాయించు. ఎందుకైనా మంచిది, గ్యాస్ సిలిండర్ కనెక్షన్ తీసెయ్..'' అంటూ తమ్ముడికి హుకుం జారీచేస్తున్న భర్తను వీధి గడియ పట్టడం లేదంటూ ముందు గదిలోకి పిలిచింది సుకుమారి.

బావగారు అటువెళ్ళగానే బంటీని పిలిచి ''ఒరే! ఏవీ ఆ రెండూ యిలా యిచ్చీ. మీ నాన్న వచ్చాడంటే అంతా అభాసైపోతుంది'' బతిమాలాడు కిరీటి.

''ఏ రెండూ? సున్నుండలా మావయ్యా!'' బంటి అమాయకపు ప్రశ్నకు చిర్రెత్తుకొచ్చిన కిరీటి ''గుండొత్తిగల్నీరేయ్..సున్నప్పిడతలా మొహమూ నువ్వూ..మీ అమ్మ భోజనానికి లెమ్మన్నప్పుడు తెమ్మని సైగ చేసానే..ఉఫ్..ఉఫ్..అవి''

''ఓస్..సిగరెట్లా! నా దగ్గరెక్కడున్నాయ్! దాచేసానుగా!''

''ఎక్కడ? వెళ్ళి తీసుకొచ్చేసెయ్. లేకపోతే ఆడిన ఈ తారాజువ్వ నాటకమంతా తారుమారైపోతుంది'' గాభరా పడిపోయాడు కిరీటి.

''మరే..అసలు సిగరెట్లు తెచ్చినట్టే మరిచిపోమని నువ్వంటేనే, నేను ఏకంగా దాచిన చోటే మరిచిపోయాను. పోనీ వెతకనా!'' తాపీగా అన్నాడు బంటి.

''యిప్పుడు వెతుకుతావా ఉతుకుతా. అసలు కొన్నావా! లేకపోతే నేన్నీకు పటాకీలు కోసం యిచ్చిన డబ్బంతా సామాన్లకే తగలేసావా!'' అన్న మేనమావ ఉరుముతో ఉలిక్కిపడి

''గుర్తొచ్చింది..మావయ్యా! ముందుగది చెక్క బీరువాలో నా పటాసులతోపాటు నీవి కూడా దాచేసినట్టున్నాను'' అన్నాడు బంటి.

''సర్లే పద. అక్కడే వుండుంటాయ్'' అంటూ కిరీటి ముందు గదిలోకి వెళ్ళబోయేంతలో సర్రున తిరిగొచ్చాడు సకలేశ్వ్రరావు. ఇద్దర్నీ ఓసారి అనుమానంగా చూసి ''ఏమిటంర్రా! మామా అల్లుళ్ళ మంతనాలు?'' అన్నాడు.

''అది..అది..ఏం లేదు బావా! హౌ టూ సెలబ్రేట్ దివాలీ యిన్ ది మెథడాఫ్ సేఫ్టీ అనే విషయం మీద చర్చిస్తున్నాం అంతే''

''గిరీశం వేషాలేయకు! దాని గురించి మీకేం తెలుసు. కాకమూనెలో వేగిన కరివేపాకు మొహాలూ మీరూ..చర్చలు తర్వాత. ముందు మా అక్కకి అర్చన కానిద్దాం పదండి. సుక్కూ! సుక్కూ!'' యింట్లో వారిని తొందరపెట్టాడు సకలేశ్వ్రరావు.

భర్త అరుపుతో ఉలిక్కిపడిన సుకుమారి ముందుగదిలో లైటు వేయడానికి వెళ్తున్నానని సమాధానమిచ్చింది. ఆ జవాబుకి అరచేత్తో నుదురు బాదుకుంటూ, ఇవతల చేత్తో బట్టతలగోక్కుంటూ - ''అదే వద్దనేది. దీపాలు పెట్టేవేళ వెలిగించాల్సింది మూనె దీపం. వేరే లైట్లేవీ వెలగడానికి వీల్లేదని ఎన్నిసార్లు మొత్తుకోవాలి? యిన్నేళ్ళనుంచీ యిలా బాదుకోబట్టే వున్న జుత్తు వూడింది. వంటింట్లో అప్పుడే లైటువేసారేం? సుక్కూ వెళ్ళి ఆఫ్ చెయ్'' గుండెలవిసేలా అరిచాడు సకలేశ్వరరావు. ఎక్కడి తింగరిబుచ్చి దొరికాడో అని స్వగతించుకున్న సుకుమారి భర్తకు పరిస్థితి వివరించే సాహసం చేస్తూ ''అక్కడి లైటు ఆఫ్ చేస్తే అంతా చీకటైపోతుందండీ! అసలే అమావాస్య..ఆ మీదట మబ్బుగా కూడా వుంది'' అంటూ నసిగింది.

''అదే..అదే..ఆ చీకట్లోనే వెలగాలి చిరుదివ్వె. గోరంత దీపం కొండంత వెలుగూ..'' అని పాడలేదో సకలేశ్వరరావు కళ్ళను చీకట్లావరించాయి.


''అరే..అదేంటోయ్ సుక్కూ..నువ్వింకా వంటింటి గుమ్మం దాటనే లేదు. అప్పుడే లైటెలా ఆరింది?'' అడిగాడతను.

''ఏమిటేమిటీ! కరెంట్ పోయినట్టుంది. అసలే అమావాస్య'' బదులిచ్చింది.

''అవునేవ్. అయితే మాత్రం మరీ యింత చీకటా!'' సకలేశ్వ్రరావు నోట చిన్న ఆశ్చర్య శకలం.

''చీకటి బయట కాదు. యింట్లోనే. తలుపులన్నీ బిడాయించేసారుగా. ఒక్క వెలుగు పిసరైనా లోపలికొచ్చే అవకాశం వుంటేగా. ఇవేం వెన్నెల రాత్రులా అసలే అమావాస్య'' అంటూ చీకటి ఆసరాగా మొగుడికి దొరకబోననే మొండిధైర్యంతో చెలరేగిపోతున్న సుకుమారిని ''అప్పుతావా'' అంటూ గదమాయించాడు సకలేశ్వ్రరావు.

''కారుచీకట్లో కంగారుపడితే కాలు విరిగే ప్రమా.. అబ్బా'' బాధగా ఆర్తనాదం చేసాడు. ఆ చీకట్లోనే ఓసారి తడిమి చూసుకొని ''అమ్మో! కుడికాలి



వేళ్ళు మూడూ కుంకుడుకాయల్లా చితికిపోయాయి. ఏం పెట్టారిక్కడ? చెప్పి ఛావేం?''

''పెట్టింది మేమెవరమూ కాదు మీరే. గాలికి తలుపులు కొట్టుకోకూడదని మీరు అడ్డంపెట్టిన రుబ్బురోలై వుంటుంది'' సున్నితంగా జవాబిచ్చిన సుకుమారిపై ఉక్రోషపడుతూ-''అది నీ పుట్టింటి వాళ్ళిచ్చిందేగా అందుకే యిలా అయింది. సర్లే అగ్గిపెట్టె అందుకో. కొవ్వొత్తి వెలిగిద్దాం'' ఆదుర్దాపడ్డాడు సకలేశ్వర్రావు.

''అగ్గిపెట్టె అందుబాటులో లేదండీ. దేవుడి గదిలో వున్నట్టుంది. వెళ్ళాలంటే చీకటి. పైగా అక్కడ కూడా అడ్డంగా ఏ తిరగలి రాయో పెట్టుంటారు. తగిలిందంటే ప్రాణం జిల్లార్చుకుపోతుంది. ఆల్రెడీ అనుభవం కూడా అయింది కనుక మీరే వెళ్ళండి''.

''మా ఏం! నా కాలివేళ్ళన్నీ ఖర్చు చేసేద్దామనే'' అంటూ హఠాత్తుగా తన కొడుకు, బావమరిది ఏమైపోయారోనన్న డౌటుతో ఓ కేకవేసాడు సకలేశ్వరరావు. 'ఓయ్' అని యిద్దరూ ఒకేసారి జవాబిచ్చారు. ధ్వని ముందు గదిలోంచి రావడం వల్ల వాళ్ళక్కడున్నారని తెలిసి నెమ్మదించాడతను. పైగా కాస్త జాలి చూపిస్తూ ''పాపం! వాళ్ళిద్దరూ అగ్గిపెట్టె కోసమే కాబోలు అవతల చీకట్లో అవస్థపడుతున్నారు. కాస్తె ఆ టార్చందుకో!'' భార్యతో అన్నాడు సకలేశ్వరరావు.

''అందుకో అంటే కొంగున ముడేసుకున్నానా!'' బుస్సుమంది పెళ్ళాం పటాసు.

''వెతుకు..వెతుకు'' తొందరపెట్టాడతను.

''ఎక్కడని వెతికేది? అసలే చీకటి అమా..'' అని ఆమె చెప్తోందో లేదో-

''..అమావాస్య అని మరోసారి అన్నావో, తడుముకొని వచ్చి మరీ తాట వొల్చేస్తాను ఏమనుకొన్నావో! టార్చిలైటు ఇక్కడే ఈ తలగడ పక్కనే పెట్టాను ఏమైంది?''

''నాన్నా! టార్చి గురించి వెతక్కు'' అంటూ ముందు గదిలోంచి బంటీ కంఠం వినిపించడంతో అక్కడుందేమోనని ఆశగా అడిగాడు సకలేశ్వర్రావు.

''అబ్బే! వెతికినా దొరకదు కనుక వెతకడం అనవసరమంటున్నాను నాన్నా'' అన్నాడు.

''ఏం''

''ఇందాక నువ్వు పెరట్లో వున్నప్పుడు ఎదురింటి ఏలేశ్వరం అంకుల్ వచ్చి అడిగితే యిచ్చా. ఒకవేళ కరెంట్ పోతే అర్జెంట్‌గా వెలిగించడానికి టార్చిలైటు వుండాలి కదా!'' అన్నాడు. ఈ సమాధానానికి [...]ట్లో కనిపించదు కనుక కసి మొత్తం [...]టల్లోకి దించేసి ''ఆహా! వాళ్ళకి [...]ంట్ పోతే టార్చిలైటుండాలని మనది [...]చ్చేసావా! మరి చీకట్లో మనమేం [...]య్యాలా! చిందు బాగోతం ఆడాలా. [...]డి డబుల్ రోల్‌లా యింట్లోవన్నీ యిచ్చెయ్యడమే. ఎక్కడ? ఎక్కడ్రా నువ్వు మక్కెలిరగ్గొడతా..వస్తున్నా..వస్తు అబ్బా! అమ్మా ఏమిటి..ఏమిటిది? మోకాలిచిప్ప పగిలినట్టుంది'' అంటూ కూలబడిపోయాడు. అప్పుడు వినిపించాయి కూల్‌గా బావమరిది అంటున్న మాటలు..''బహుశా సింగిల్ రోలయి వుంటుంది బావా! బొగ్గు గుండ దంచాలని తెచ్చావుగా!'' అని ఇంతలోనే అంధకారంలో ఆశాజ్యోతిలా అగ్గిపెట్టె దొరికిందంటూ సుకుమారి పెట్టిన కేక కూడా అతడి చెవిన పడింది.

''ఇంకేం ముందుగది బీరువాలో కొవ్వొత్తులున్నట్టున్నాయ్ వెలిగించు''.

ఈ మాట వినడంతో తేలుకుట్టిన దొంగయిపోయాడు కిరీటి. ''ఒరేయ్ మీ అమ్మ అగ్గిపుల్ల వెలిగించిందా మన బతుకు చీకటే'' అన్నాడు బంటీతో. అదే క్షణాన బంటీ ఆనందంగా ''హుర్రే! దొరికింది..దొరికిం''దన్నాడు. కిరీటి కూడా ఆ దొరికిన దాన్ని చేత్తో తడిమి ''దొరికింది సిగరెట్టేకాని మరీ అంత గట్టిగా ఆనందించకు. ఏమిటో అనుకొని మీనాన్న పరుగెత్తుకొచ్చీగలడు'' అంటూ హెచ్చరించాడు. వీళ్ళ గుసగుసలు చెవినపడ్డంతో అలర్టయిపోయిన సకలేశ్వరరావు ''ఏం రావాలా!'' అని ఓ కేక పెట్టి ''సుక్కూ! ఆ అగ్గిపుల్ల వెలిగించు!'' అనడంతో గాభరా పడ్డాడు కిరీటి.

''అక్కర్లేదు బావా! మేమే వస్తున్నాం'' అని బదులిచ్చి బీరువా సొరుగులో వున్న చేతికి తగిలిన వస్తువును గట్టిగా పట్టుకొని ''బావా! కొవ్వొత్తి దొరికింది పట్టుకొస్తున్నాం..ఒస్తున్నాం..ఒచ్చేసాం'' అంటూ బంటీతో సహా ఆ గదిలోకి ఎంటరైపోయిన కిరీటి తన దగ్గర కొచ్చిన అలికిడి కాగానే ''ఏదీ కొవ్వొత్తి?'' అంటూ తీసుకొన్నాడు సకలేశ్వరరావు.

''సుక్కూ కారు చీకట్లో కాంతిరేఖలా దొరికింది ఈ కొవ్వొత్తి. ఏదీ అగ్గిపుల్ల వెలిగించు'' అన్నాడు సకలేశ్వరరావు.

''ఉన్నది ఒక్కటే పుల్లండీ. గాలి వీస్తే...''

''వీచనీ..గాని అది లోపలికి వచ్చే అవకాశమేదే అక్కాయ్. సకలం మూసేసారుగా!''

''ఇదిగో కొవ్వొత్తితో రెడీగా వున్నా. అగ్గిపుల్ల వెలిగీ వెలగ్గానే అంటించెయ్'' సకలేశ్వర్రావులో సంతోషం సహస్ర కిరణ తేజస్సమానంగా వున్నా చీకట్లో అది కనిపించకుండా పోతోంది. ''వెలిగించవే చిన్ని వలపు దీపం'' అని అతడు చేస్తున్న హమ్‌కి తగ్గట్టుగా అంత వొయ్యారంగానూ వెలిగించిన అగ్గిపుల్లను వత్తికొసకు అంటించింది సుకుమారి.

అంతే! ముందు 'ఢామ్' అన్న శబ్దం దానితో పాటూ ''సుక్కూ'' అనే ఆర్తనాదం. ఆ వెనకే 'ఏవండీ!' అనే అరుపూ ఒకదాన్నొకటి వెన్నంటి మిన్నంటాయి.

★ ★ ★

''బావా! కరెంట్ వచ్చేసింది'' కిరీటి మాటతో స్పృహలోకొచ్చిన సకలేశ్వర్రావు అడిగిన మొదటి ప్రశ్న ఎవరికీ ఏం కాలేదుగా అని.

ఆ తర్వాత అక్కడే వున్న సుకుమారిని చూసి ''వెలిగించింది కొవ్వొత్తయితే అంత మెరుపూ యింత అరుపూ ఎక్కడివీ!'' అని అడిగాడు.

''బావా! అక్క వెలిగించడం నువ్వు అంటించడం రెండూ నిజమే. కాకపోతే ఆ క్షణాన నీ చేతిలో వున్నది కొవ్వొత్తి కాదు. అదే సైజులో వున్న బాంబు. మెరుపు దానిది..అరుపు నీది'' విషయాన్ని విపులీకరించాడు కిరీటి.

''అంటే నా చేతికి బాంబిచ్చేసి నేను హాహాకారాలు చేస్తుంటే హాలీవుడ్ సినిమా చూసినట్టు ఆనందించారన్నమాట. ఏమే సుక్కూ కొవ్వొత్తికీ బాంబొత్తికీ తేడా తెలియక్కర్లా!''

''నా సంగతి సరే. ఒక్కటే పుల్ల. మరి మీరో, చేతిలో ఏముందో గమనించుకోనక్కర్లేదూ!''.

ఇంతలో తన జేబులోకి చూసుకొని గతుక్కుమన్నాడు కిరీటి. తాను యిందాక సిగరెట్ అనుకొని పాకెట్లో వేసుకున్నది సిసింద్రీ అని గ్రహించాడు. ఒకవేళ కక్కుర్తిపడి కాల్చేప్రయత్నం చేసివుంటే... వెంటనే తీసి అవతలకి విసిరేసాడు.

ఇంతలో తలుపు తీసిన చప్పుడు వినిపించడంతో అంతా అటువైపు చూసారు. ఎదురింటి ఏలేశ్వరం రావడంతో సర్దుక్కూర్చున్నాడు సకలేశ్వరరావు. ''ఇదిగోండి మీ టార్చిలైట్. మా స్టోరురూమ్‌లో వైరు తెగితే రిపేరు చేయించే టైముకి అవసరమై తీసుకెళ్ళాను. ఈలోగా సప్లయ్ ఆగిపోయింది. తెచ్చిద్దామంటే అయింది కాదు. అంతా చీకటి. స్ట్రీలైటు కూడా లేదు. దానికి తోడు అసలే అమావాస్య'' అని చెప్పుకుపోతున్న ఏలేశ్వరాన్ని ఆపి

''అంతకన్నా ఈరోజు దీపావళి అంటే బావుంటుందేమో'' అన్నాడు సకలేశ్వరరావు.

''అవునవును. అందరికన్నా ముందు మీ యింట్లోనే ప్రారంభించినట్టున్నారు. విన్నానైండి బాంబుశబ్దం. వస్తా! విష్యూ హ్యాపీ దివాలీ'' అంటూ వెనుదిరిగాడు ఏలేశ్వరం. ఏడుపులాంటి నవ్వుతో ఆరీఆరక వెలిగే చిచ్చుబుడ్డిలా మిగిలిపోయాడు సకలేశ్వర్రావు.

☆

